నీలగిరి వార్త
మన కోసం మన వార్త

# ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన - మహిళా మంత్రులు...



- వివాదాల తరవాత తొలిసారి సిఎం ఇంటికి కొండా సురేఖ
- సిఎంకు ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఉండాలని వ్యాఖ్య
- సిఎంకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళా కానిస్టేబుల్స్

**హైదరాబాద్,ఆగస్ట్28నీలగిరి వార్త**

రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం ఆవిష్కృతం అయ్యింది. మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రేవంత్‌కు రాఖీ కట్టారు. సిఎం కుటుంబ సభ్యులు సమక్షంలో వీరిద్దరు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది.

# చిన్నోడు తీసిన డ్రాలో కుటుంబానికి లక్కీ

- అదే కుటుంబానికి తగిలిన లక్కీడ్రా
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన మంత్రి పొంగులేటి




**హైదరాబాద్,ఆగస్ట్28( ప్రజా క్రాంతి):**

హైదరాబాద్‌లోని క్యూర్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో ప్లాట్ల కేటాయింపునకు లక్కీడ్రా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ...మిగతా 2 లో...



# అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

- లక్కీడ్రా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఆగస్ట్28నీలగిరి వార్త**

క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ప్లాట్లను లాటరీ ద్వారా లబ్దిదారులకు కేటాయిస్తున్నారు.

# వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది



- సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందన్న కవిత
- అనారోగ్యంతో బాధపడుతున్న కార్మిక కుటుంబాలకు న్యాయం చేయడం లేదని మండిపాటు
- ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరికం

కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు.వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రామా నడిపిందని కవిత ఆరోపించారు. దాదాపు 120 మంది కార్మికులను మెడికల్ బోర్డు ముందుకు రప్పించి, అందులో కేవలం 12 మందిని మాత్రమే 'అన్‌ఫిట్' అని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దారుణమైన వైఖరికి, అన్యాయానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. ...మిగతా 2 లో...

# పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి

- నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానంపై ఆరా తీయాలి
- నేర నియంత్రణలో సాంకేతికతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి
- తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం

**హైదరాబాద్,ఆగస్ట్28నీలగిరి వార్త :**



నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరాల సమీ క్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయ కుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషిం చాలని సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.

# బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్...

## విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!

- బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్
- ఓవర్సీస్ విద్యానిధి కింద 350 మందికి అవకాశం
- బీసీ విద్యార్థులు 250 మంది, ఈబీసీలు 100 మంది
- సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు
- ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తుల స్వీకరణ
- డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి



విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యా ర్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహా త్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది. ...మిగతా 2 లో...

# ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి: అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం



- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదన్న జూపల్లి
- ప్రజల దరఖాస్తులకు వారం రోజుల్లోగా పరిష్కారం చూపాలని ఆదేశం
- అధికారులు పాత పనితీరును మార్చుకోవాలని హెచ్చరిక

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండ కూడదని...

...మిగతా 2 లో...

# ఎవరి జాగీరు అని మీ ఫొటోలు వేసుకుంటున్నారు?: కాంగ్రెస్ నేతలపై ఈటల ఫైర్



- కేసీఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడా లేదన్న ఈటల
- సన్న బియ్యం కేంద్రం ఇస్తున్నా మోదీ ఫొటో వేయడం లేదని మండిపాటు
- కేంద్ర నిధుల వల్లే రాష్ట్రంలో రోడ్లు, రైల్వేలు అభివృద్ధి చెందుతున్నాయని వ్యాఖ్య

# తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం..

## మంత్రుల సీట్లలోకి సీఎం విజయ్!



- అసెంబ్లీలో దీర్ఘకాల సంప్రదాయాన్ని పక్కనపెట్టిన సీఎం విజయ్
- తన కుర్చీ నుంచి లేచి మంత్రుల మధ్య కూర్చుని ఆశ్చర్యపరిచిన వైనం
- ఒక ముఖ్యమంత్రి ఇలా చేయడం ఇదే తొలిసారి అని చెబుతున్న సభా వర్గాలు
- సభలో అధికారులు ఉండాలని డిమాండ్ చేసిన ప్రతిపక్ష నేత ఉదయనిధి
- ఉదయనిధి వాదనతో ఏకీభవించి హామీ ఇచ్చిన స్పీకర్ ప్రభాకర్

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ రాష్ట్ర అసెంబ్లీలో ఓ కొత్త సంప్రదాయానికి తెరలేపారు. శాసనసభలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పద్ధతికి భిన్నంగా, తన కోసం కేటాయించిన ప్రత్యేక కుర్చీని వీడి, మంత్రుల కోసం ఉన్న వరుసలో వారి పక్కనే కూర్చుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ఘటన సభలో ఆసక్తికర చర్చకు దారితీసింది. ...మిగతా 2 లో...

## శ్రీ వెంకటేశ్వర మెడికల్ హాల్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

యువత వ్యాపార రంగంలో రాణిస్తూ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసుకోవాలని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం శ్రీ వెంకటేశ్వర మెడికల్ మెడికల్ హాల్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్ నిర్వాహకులు దువ్వ వెంకటేశ్వర్లు కలిసి తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా దువ్వ వెంకటేశ్వర్లు మెడికల్ రంగంలో అనుభవం సాధించారని తనకి వ్యాపారం ఎంతో ఆర్థిక అభివృద్ధికి దోదపడుతుందని తెలిపారు. నాణ్యమైన మందులు సరసమైన ధరలకు అందించి ప్రజల యొక్క మన్ననలు పొందాలని తెలిపారు. మెడికల్ హాల్ లో గల ల్యాబ్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ప్రారంభించి మాట్లాడారుఈ సందర్భంగా దువ్వ వెంకటేశ్వర్లు అతిథులను శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ చేరిపల్లి బాలరాజు,నాగవరం నిర్మల్ రావు, ఎనీమల్ల రమేష్,ఏలే వెంకటేశ్వర్లు, 10 వ వార్డు కౌన్సిలర్ గుద్దేటి మాధవి సత్యం, 17వ వార్డు కౌన్సిలర్ పొట్ట మధు ,మాజీ వార్డు సభ్యుడు పున్న శ్రీనివాసులు, జూలూరు గిరి, జెల్ల ఆంజనేయులు,దువ్వ గిరిబాబు, రిజ్వాన్, శివ , జహంగీర్,తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ (అల్పాహారం పంపిణీ)

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి వారికి బాసటగా నిలవాలని సంకల్పమే లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ముఖ్య ఉద్దేశమని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ గుద్దేటి జంగయ్య అన్నారు . లయన్ కుంచకూరి శంకర్ కుమారుడు చిరంజీవి రియాన్స్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ వద్ద మీల్స్ అండ్ వీల్స్ 300 మంది పేషెంట్లు అటెండర్ లకు (కిచిడి )అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పాహార పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప కార్యక్రమంగా అభివర్ణిస్తున్నట్లు తెలిపారు. దాతలు మరింత మంది ముందుకు రావాలని కోరారు. లయన్స్ క్లబ్ లో పని సభ్యులలో వివాహ వార్షికోత్సవ జన్మదిన ముఖ్యమైన రోజులలో వారి ఆర్థిక సహాయంతో పేదవారికి ఆకలిని తీర్చే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ గుద్దేటి జంగయ్య , ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్ ,జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, సీనియర్ లయన్స్ గాజుల రాజేష్, తిప్పర్తి రుక్మారెడ్డి, వస్కుల సత్యనారాయణ ,నల్ల మాద నారాయణరెడ్డి, అవిరినేని వెంకటేశ్వరరావు, లకుమారపు మల్లయ్య, నీల బుచ్చయ్య, వనం శ్రీనివాసులు, అలుగుబెల్లి జయపాల్ రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు .





## రాఖీ పండుగ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి రాఖీ కట్టిన సోదరి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కి ఆయన సోదరి ప్రేమాభిమానాలతో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయనకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు మరింత బలపడాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తన సోదరి ఆశీస్సులు స్వీకరించి, కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు



# ముఖ్యమంత్రి రేవంత్ కు రాఖీ కట్టిన ఓబీసీ సెల్ కన్వీనర్ ధనలక్ష్మి





### అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

రాఖీ పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కన్వీనర్ జూలూరి ధనలక్ష్మి హైదరాబాద్ ముఖ్యమంత్రి స్వగృహంలో రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి ఆత్మీయంగా శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారిని కలుసుకుని ఆశీర్వాదాలు తీసుకున్న ధనలక్ష్మి.. రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు.. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు."అన్నా- -చెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే ప్రేమగా, ఆత్మీయంగా, ఆనందంగా కొనసాగాలి" అని ఆకాంక్షించారు. రాజకీయ భేదాలకు అతీతంగా కుటుంబ బంధాలను గుర్తుచేసే రాఖీ పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ కలయిక అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేక సందేశాన్ని అందించింది. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అక్క చెల్లెలకు శు భాకాంక్షలు తెలియజేశారు..

# ఆడపడుచులకు అండగా ఉంటాం





### రాఖీ.. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీక: ఈఎల్వీ భాస్కర్

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 28:**

రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయతకు ప్రతీక అని ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. ఆడపడుచులకు అన్నగా ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. రక్షాబంధన్ సందర్భంగా శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని తన నివాసంలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భాస్కర్‌కు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. రాఖీ కట్టడం వెనుక అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, నమ్మకం, ఆప్యాయత దాగి ఉంటాయన్నారు. ఆడపడుచులు తనపై చూపిస్తున్న ప్రేమకు ఎప్పటికీ విలువ ఇస్తానని చెప్పారు. రాఖీ కట్టిన ప్రతి ఆడపడుచుకు అన్నగా అండగా నిలుస్తానని, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని అన్నారు. మహిళల సంక్షేమం, వారి సంతోషం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.రాఖీ పండుగ సందర్భంగా తన నివాసానికి వచ్చిన మహిళలకు ఈఎల్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు భోజనాలు ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు భాస్కర్‌కు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. భాస్కర్ వారిని ఆత్మీయంగా పలకరించి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. దీంతో కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.?మరోవైపు మండలంలోని పలు గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్కాచెల్లెళ్లు, ఆడపడుచులు తమ అన్నదమ్ముల ఇళ్లకు వెళ్లి రాఖీలు కట్టి హారతులు ఇచ్చారు. అన్నదమ్ములకు స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. సోదరులు సైతం తమ సోదరీమణులకు కానుకలు అందజేసి ప్రేమాభిమానాలను చాటుకున్నారు. చిన్నారులు సైతం రాఖీలు కట్టించుకుని ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు.ఈఎల్వీ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: హైదరాబాద్:**

రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి కి రాఖీ కట్టడం ఎంతో ఆనందంగా ఉందని గడ్డం ఇందుప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడ్డం ఇందుప్రియకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.



## రాఖీ కట్టిన కార్మిక మహిళలు.. కేసీఆర్ పాలనను గుర్తుచేసిన హరీష్ రెడ్డి

**నీలగిరి వార్త**

రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు ఓల్డ్ అశోక్ మేస్త్రి అడ్డా టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మిక మహిళలు హరీష్ రెడ్డి గారికి రాఖీలు కట్టి ఆశీర్వదించారు.హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని, రానున్న రోజుల్లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు మహిళలు, కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దిగువ యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జహీద్ పాషా, బక్కి కిషన్, కృష్ణస్వామి, చొప్పరి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, మేకల రామస్వామి, రంగు దుర్గాప్రసాద్, బోట్ల పోషం, రౌతు గణేష్, రిషి, మామిడాల రాము, బోడకుంట వెంకటలక్ష్మి, కడార్ల శ్రీధర్, బండి రాజు, దిడ్డి కుమార్, కొండ సురేష్, నిజం, చాంద్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ పరిధిలోని ఎక్కడికక్కడే అక్రమ షెడ్లపై కొరడా.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని సర్వేనెంబర్ 44/4 లో మియాపూర్‌లో జీహెచ్ఎంసీ అధికారుల కూల్చివేతలు.. సస్పెండ్ అయిన గడ్డం శీను మళ్లీ ప్రత్యక్షం ..శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మియాపూర్ బీకే ఎంక్లేవ్ రోడ్డు పక్కన రెండు పెద్ద షెడ్లు నిర్మాణం జరుగుతున్నాయి. ఈ విషయంలో సంబంధిత అధికారులకు సమాచారం వెళ్లిపోవడంతో అక్రమ షెడ్లను తొలగించేందుకు అధికారులు నేరుగా జెసిబి తీసుకొచ్చి షెడ్లు తొలగించడం జరిగింది.అక్రమ షెడ్లను ఎట్టి పరిస్థితుల్లో తొలగిస్తామన్న వాదనలు వినిపిస్తున్నప్పటి కీ,నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లను అధికారులు శుక్రవారం రోజు డెమాలిషన్ యంత్రాలతో కూల్చివేశారు.అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు,నిబంధనల ఉల్లంఘనలను పరిశీలించిన అనంతరం అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఇటీవల కొన్ని పత్రికలలో చందానగర్ జిహెచ్ఎంసి లో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ, ఇతనిపై పలు ఫిర్యాదులు ఉన్న విషయాన్ని తెలుసుకున్న అధికారులు సస్పెండ్ చేసినట్లు వాళ్లు ప్రింట్ మీడియాలలో వార్తలు ప్రచురితమై వారం గడవకముందే మళ్లీ గడ్డం శీను కూల్చివేతల దగ్గర దర్శనం కావడం చాలా మంది జీర్ణించుకోలేక పోతున్నారు.







# రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్‌లో పారమిత విద్యార్థుల సత్తా

**కరీంనగర్ ఆగస్టు 28(ప్రజా క్రాంతి)**

హైదరాబాద్ అల్మాస్‌గూడలో ఈ నెల 23న తెలంగాణ రోప్ స్కిప్పింగ్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్‌షిప్‌లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-10 విభాగంలో 3వ తరగతి విద్యార్థి సి.హెచ్. ఈశ్వర సాయి, అండర్-8 విభాగంలో 2వ తరగతి విద్యార్థి డి. నిఖిల్ బంగారు పతకాలు సాధించగా, అదే విభాగంలో ఎం. శ్రేయాన్స్ కాంస్య పతకం సాధించాడు. విజేతలను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీతో పాటు పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.



# గోల్డ్ మెడల్ సాధించిన పరుగుల రాణి.

**కమాన్ పూర్ ప్రజా క్రాంతిఆగస్టు 28.**

కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న నల్లవెల్లి ఆనంది బంగారు పతకం సాధించారు. హనుమకొండ జేఎన్ఎం స్టేడియంలో 12 తెలంగాణ స్టేట్ మీట్ సౌత్ జోన్ ఆథెనెటిక్ ఛాంపియన్షిప్ 18 ఇయర్స్ విభాగంలో 400 మరియు 200 మీటర్స్ రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించి సెప్టెంబర్ నెల పాండిచేరిలో జరిగే సౌత్ జోన్ నేషనల్ మీట్ కు నల్లవెల్లి ఆనంది ఎం పికైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి కోచ్ సుబ్బారావు ఆనందిని అభినందించినారు. ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యుడు లయన్ జబ్బార్ ఖాన్, బండ సాయి శంకర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.



# గచ్చిబౌలి లో ఐబెక్స్ - క్లౌడ్ డాట సంస్థ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం..






**గచ్చిబౌలి నీలగిరి వార్త ..**

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలోని మహావీర్ గేట్‌వేలో ఏర్పాటు చేసిన ఐబెక్స్ – క్లౌడ్, డాటా సంస్థ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం రోజు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా టెక్నాలజీ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. హైదరాబాద్ నగరం ఇప్పటికే ఐటీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. క్లౌడ్ , డాటా వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో మరిన్ని సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించడం సంతోషకరం. ఇలాంటి సంస్థల ద్వారా యువతకు నూతన ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు తెలంగాణ ఐటీ రంగం మరింత బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు.ఐబెక్స్ ల్యాబ్స్ సంస్థ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది, దేశ విదేశాల్లో మంచి గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. సంస్థ యాజమాన్యానికి, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, ఐబెక్స్ సంస్థ చైర్మన్ శ్రీధర్ అడుసుమిల్లి, సీఈఓ శ్రీరామ్, తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలానా కాదు.. రాఖీ కట్టి భద్రతపై అవగాహన

**"అన్నా.. హెల్మెట్ పెట్టుకో.. నీ కుటుంబం నీ కోసం ఎదురుచూస్తోంది"**

**రాఖీ బంధంతో రోడ్డు భద్రతపై బలమైన సందేశం ఇచ్చిన కామారెడ్డి ట్రాఫిక్ పోలీసులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాఖీ పండుగ సందర్భంగా కామారెడ్డి ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమం నిర్వహించి వాహనదారులకు ప్రాణ భద్రతపై ఆప్యాయతతో కూడిన బలమైన సందేశాన్ని అందించారు. సాధారణంగా హెల్మెట్ లేకుండా వాహనం నడిపే వారికి చలానా విధించే పోలీసులు.. ఈసారి జరిమానా కంటే చైతన్యానికి, అవగాహనకు ప్రాధాన్యతనిస్తూ రాఖీ కట్టి బాధ్యతను గుర్తుచేశారు.

కామారెడ్డి డీఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్, ఎస్ఐ వినయ్ సాగర్ మరియు మహిళా ట్రాఫిక్ సిబ్బంది పోలీస్ స్టేషన్ ఎదుట ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వచ్చిన వాహనదారులను ఆపి.. మహిళా పోలీస్ సిబ్బంది వారికి బొట్టు పెట్టి, రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం "అన్నా.. హెల్మెట్ పెట్టుకో.. నీ కుటుంబం నీ కోసం ఎదురుచూస్తోంది. మీ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపండి" అంటూ ప్రేమతో కూడిన సందేశాన్ని అందించారు.హెల్మెట్ ధరించడం కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాదని.. ప్రతి ద్విచక్ర వాహనదారుడి ప్రాణ రక్షణకు సంబంధించిన బాధ్యత అని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో తలకు తీవ్ర గాయాలయ్యే ప్రమాదాన్ని తగ్గించడంలో, ప్రాణాలను కాపాడడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు."రాఖీ బంధం.. భద్రతా బంధం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం వాహనదారులను ఆకట్టుకుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడం ద్వారా మాత్రమే కాకుండా.. ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై అవగాహన కల్పించడం ద్వారా శాశ్వత మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా రాఖీ కట్టిన పోలీస్ సిబ్బందికి వాహనదారులు సానుకూలంగా స్పందిస్తూ.. ఇకపై ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తామని తెలిపారు.జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర మాట్లాడుతూ.."ప్రాణం విలువైనదే.. హెల్మెట్ మీ రక్షణ కవచం. రాఖీ పండుగ సందర్భంగా మీ కుటుంబం మీపై పెట్టుకున్న ప్రేమ, నమ్మకాన్ని గుర్తు చేసుకుంటూ.. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇంటికి చేరాలి. మీరు సురక్షితంగా ఇంటికి చేరితేనే మీ కుటుంబం సంతోషంగా ఉంటుంది" అని సూచించారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు ప్రయాణం ప్రారంభించే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎస్ హెచ్ ఓ నరహరి, ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

**మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితుల అరెస్ట్**

**రూ.91 వేల నకిలీ కరెన్సీ, కారు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని పర్భణి జిల్లాకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.500 విలువైన 182 నకిలీ నోట్లు, మొత్తం రూ.91,000 విలువైన నకిలీ కరెన్సీతో పాటువారానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.తేదీ 26.08.2026న ఉదయం సుమారు 10:50 గంటల సమయంలో పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌కు వీఎ-38-ఎ-2837 నంబర్ గల కారులో నలుగురు వ్యక్తులు వచ్చి రూ.2,000 విలువైన పెట్రోల్ కొట్టించుకుని, రూ.500 విలువైన నాలుగు నోట్లను అందజేశారు. అవి నకిలీ నోట్లు అని గుర్తించిన పెట్రోల్ బంక్ క్యాషియర్ శ్రీకాంత్ రెడ్డి వారిని ఆపేందుకు ప్రయత్నించగా, వారు ఆగకుండా కారులో పరారయ్యారు. ఈ ఘటనపై క్యాషియర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిట్లం పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 158/2026, సెక్షన్ 178, 179, 318(4) తీ/ఖ 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. నకిలీ కరెన్సీని మరింతగా చలామణి చేసేందుకు హైదరాబాద్‌కు వెళ్తున్న నిందితులను ధర్మారం టోల్ ప్లాజా సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో నిందితులు హైదరాబాద్‌లో నకిలీ కరెన్సీని సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు వెల్లడైంది. నకిలీ కరెన్సీని సరఫరా చేసిన వ్యక్తులతో పాటు ఈ నెట్‌వర్క్‌లోని ఇతర వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

**నిందితుల వివరాలు**

1. రాహుల్ రావుసాహెబ్ అవాడ్, వయస్సు 23 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, బాబుల్‌గావ్ గ్రామం, పర్భణి జిల్లా, మహారాష్ట్ర.
2. ప్రతీక్ ధ్యానోబా డాల్వే, ఉమ్రి బాబుల్‌గావ్ గ్రామం, పర్భణి జిల్లా, మహారాష్ట్ర.
3. భీమ్ శంకర్ రామ్‌రావ్ వైద్య, టాక్లీ దొబడే గ్రామం, పర్భణి జిల్లా, మహారాష్ట్ర.

**నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నవి**

- రూ.500 విలువైన 182 నకిలీ నోట్లు
- మొత్తం రూ.91,000 విలువైన నకిలీ కరెన్సీ- స్విఫ్ట్ డిజైర్ కారు (వీఎ-38-ఎ-2837)
- 3 మొబైల్ ఫోన్లు

ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ ఆంజనేయులు, పిట్లం పోలీస్ సిబ్బంది శైలేష్, రాము, వెంకటేష్లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించినట్లు బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి వెల్లడించారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

తక్కువ మొత్తంలో అసలు డబ్బులు ఇస్తే రెట్టింపు నకిలీ కరెన్సీ ఇస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దు. నకిలీ కరెన్సీని కొనుగోలు చేయడం, కలిగి ఉండడం లేదా చలామణి చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. ఇలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరుతున్నాము.

# తోట త్రిమూర్తులకు కాపు సంఘాల సంపూర్ణ మద్దతు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తూర్పుగోదావరి జిల్లా మండపేట వైయస్సార్సీపీ కార్యాలయంలో మండపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను కొవ్వూరు నియోజకవర్గ కాపు నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గ కాపు జేఏసీ నాయకుడు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. ఈ నెల 23వ తేదీన పేదల ఇళ్లు కూల్చివేస్తుంటే అడ్డుకున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా మరియు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కాపు సంఘం నాయకులు పాల్గొని తోట త్రిమూర్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. తోట రామకృష్ణ మాట్లాడుతూ, ఏ పార్టీలో ఉన్నప్పటికీ కాపులకు కష్టమొస్తే మొట్టమొదటి వరుసలో వచ్చి మద్దతు తెలిపే వ్యక్తి తోట త్రిమూర్తులు అని, ఆయన కేవలం ఒక వ్యక్తి కాదని, కాపు కులానికి ఒక శక్తి అని అభివర్ణించారు. గతంలో అనేక కాపు ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు కులానికి మేలు జరిగేలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు. అలాంటి నాయకుడిపై పోలీసులు తమ బాధ్యతను విస్మరించి అనుచితంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్రంలోని కాపు సంఘాలన్నీ ఏకమై తోట త్రిమూర్తులకు వెన్నుదన్నుగా నిలుస్తాయని, ఆయనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా కాపు సంఘాల తరపున ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమం లో పశ్చిమగోదావరి జిల్లా కాపు సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ వరుపుల శ్రీను కొవ్వూరు మండల కాపు సంఘం అధ్యక్షులు సుంకర రంగారావు చాగల్లు మండలం మండలం కాపు సంఘం అధ్యక్షులు ఇంటి వీర్రాజు తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షులు నామా సూర్యప్రకాశం కొవ్వూరు టౌన్ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు



# తూర్పుగోదావరి జిల్లా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీగా వెంకట్రావు నియామకం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**



కొవ్వూరు: తూర్పుగోదావరి జిల్లా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రటరీగా కొవ్వూరు మండలం పసివేదల గ్రామానికి చెందిన దున్నావెంకట్రావు నియామకమయ్యారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఆర్చ్ బిషప్ కైకరపు జోసఫ్ చేతుల మీదుగా గురువారంఆయన నియామకపు ఆర్డర్ (అపాయింట్మెంట్ ఆర్డర్) అందుకుని, అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ, తనపై ఉంచిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు. జిల్లాలో హ్యూమన్ రైట్స్ పరిరక్షణకు, ప్రజల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# బస్తాలు కదిలాయి... బియ్యం బయటపడింది !

## పెద్దకడుబూరులో 7 క్వింటాళ్లు సీజ్

**పెద్దకడుబూరు, ఆగస్టు 28:**

రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నానికి పెద్దకడుబూరు పోలీసులు బ్రేక్ వేశారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు మండల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో 14 బస్తాల్లో ఉన్న సుమారు 7 క్వింటాళ్లరాణూ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.
శుక్రవారం ఉదయం 10.15 గంటల సమయంలో 1979 నంబరు గల బజాజ్ ఆటోను తనిఖీ చేయగా అందులో బియ్యం ఉన్నట్లు గుర్తించారు. దీంతో బియ్యంతో పాటు ఆటోను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం ఎమ్మిగనూరుకు చెందిన ఎరుకుల వీరేంద్ర వివిధ ప్రాంతాల నుంచి రాణూ బియ్యాన్ని సేకరించి తరలిస్తున్నట్లు గుర్తించారు. ఘటనపై పంచనామా నిర్వహించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టారు.పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అక్రమ మార్గాల్లో తరలకుండా నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. రాణూ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా రవాణా చేయడం చట్టవిరుద్ధమని, ఇలాంటి వ్యవహారాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





# జాతీయ స్థాయికి కొవ్వూరు వేములూరు డీఏవీ విద్యార్థుల ప్రతిభ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు మండలం వేములూరుకు చెందిన డిఏవి పబ్లిక్ పాఠశాల విద్యార్థులు శ్రీకాకుళం జిల్లా రాజంలో జి.ఎం.ఆర్ వర్మలక్ష్మి డిఏవి స్కూల్‌లో నిర్వహించిన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ డిఏవి క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో పాల్గొన్న ఈ విద్యార్థులు పలు బంగారు, రజత పతకాలను కైవసం చేసుకుని పాఠశాలకు, ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు.పోటీల్లో అండర్ 17 విభాగం జావలిన్ త్రోలో తొమ్మిదో తరగతి విద్యార్థిని జస్వంత్ గోల్డ్ మెడల్ సాధించగా, అదే విభాగంలో ట్రిపుల్ జంప్‌లోనూ స్వర్ణ పతకం దక్కించుకున్నారు. అలాగే అండర్ 14 విభాగం జావలిన్ త్రోలో సౌమ్య గోల్డ్ మెడల్ సాధించారు. అండర్ 17 విభాగం 1500 మీటర్ల పరుగుపందెంలో జోషిత సిల్వర్ మెడల్ గెలుచుకోగా, అండర్ 17 ట్రిపుల్ జంప్‌లో తొమ్మిదో తరగతి విద్యార్థిని నీలిశ రజత పతకం కైవసం చేసుకున్నారు. సాయి దుర్గ ప్రసాద్‌షాట్ పుట్ బ్రాంచ్ మెడల్ లో మూడో స్థానం సాధించారుఈ ప్రాంతీయ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులు త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి డిఏవి నేషనల్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రఘురాం వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కోచ్ ఎల్లపు శ్రీనివాసరావు, పిఈటిలు జోగనాయుడు, కళ్యాణి అభినందించగా, ఉపాధ్యాయ బృందం తమ హర్షం వ్యక్తం చేసింది.పతకాలు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయికి తీసుకువెళు_న్న జస్వంత్, సౌమ్య, జోషిత, నీలిశ విద్యార్థినిలకు ఉపాధ్యాయులు విద్యార్థులు







తల్లిదండ్రులు స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేస్తూ, ఢిల్లీలో జరగబోయే జాతీయ పోటీల్లోనూ వారు మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పెద్దకడబూరు పగ్గాలు ఎవరు చేతికి?

**తెరపైకి రామాంజనేయులు పేరు**

**ప్రజా సమస్యలపై పోరాటం నుంచి టీడీపీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వరకు.. స్థానిక ఎన్నికల వేళ ఆసక్తికరంగా మారిన వాల్మీకి రామాంజనేయులు పేరు**

**పెద్దకడబూరు:**

పెద్దకడబూరు గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థులపై చర్చ మొదలైంది. ఈ క్రమంలో వాల్మీకి రామాంజనేయులు పేరు గ్రామంలో ప్రముఖంగా వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ, కార్యకర్తలను సమన్వయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారనే చర్చ గ్రామంలో జరుగుతోంది. అయితే.. రామాంజనేయులు ఎవరు? ఆయనకు గ్రామంలో ఉన్న గుర్తింపు ఏమిటి? సర్పంచ్‌గా అవకాశం వస్తే గ్రామానికి ఆయన ఏం చేయగలరు? అనే అంశాలు ఇప్పుడు స్థానికంగా ఆసక్తిని కలిగిస్తున్నాయి.

### లక్ష్మీపేట కాలనీ సమస్యలపై పోరాటం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్దకడబూరు లక్ష్మీపేట కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు. అలాగే అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొంటున్నారు.
ఈ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లినా, అధికారులకు చెప్పినా పరిష్కారం కనిపించకపోవడంతో రామాంజనేయులు స్వయంగా ముందుకు వచ్చి కాలనీవాసుల తరపున పోరాటం చేసినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం అధిక[illegible]లను కలవడం, సీసీ రోడ్ల కోసం ధర్నాలు నిర్వహించడం, సంబంధిత కార్యాలయాల్లో సమస్యలను ప్రస్తావించడం వంటి కార్యక్రమాలతో ప్రజల సమస్యలకు అండగా నిలిచారని చెబుతున్నారు.దీంతో రాజకీయ పదవి లేకపోయినా ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తిగా రామాంజనేయులకు కొంత గుర్తింపు ఏర్పడిందనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది.

### అధికారం కోసం పార్టీ మార్చలేదా?

రామాంజనేయుల రాజకీయ ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అంశం గత వైసీపీ ప్రభుత్వ కాలానికి సంబంధించినదని ఆయన అనుచరులు చెబుతున్నారు. వైసీపీ నాయకుల నుంచి పార్టీలోకి రావాలని పలుమార్లు సంప్రదింపులు జరిగినప్పటికీ ఆయన టీడీపీ వైపే కొనసాగారని పేర్కొంటున్నారు.అప్పట్లో మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సైతం పార్టీలోకి రావాలని ఆహ్వానించారని, కోరిన పదవి లేదా పనులు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ రామాంజనేయులు అంగీకరించలేదని ఆయన వర్గం చెబుతోంది."పదవుల కోసం రాజకీయాలు చేయను.. గ్రామ అభివృద్ధే నా లక్ష్యం" అనే వైఖరితో టీడీపీ వైపే ఉంటానని అప్పట్లో స్పష్టం చేశారని అనుచరులు చెబుతున్నారు.

### 2024 ఎన్నికల్లో టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో పని

2024 ఎన్నికలకు ముందు మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి రామాంజనేయులు కృషి చేశారని కార్యకర్తలు చెబుతున్నారు. ముఖ్యంగా బీసీ వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన రాఘవేంద్రరెడ్డికి టీడీపీ నియోజకవర్గ బాధ్యతలు రావడంతో ఆయనకు మద్దతుగా పనిచేశారని పేర్కొంటున్నారు.
2019 ఎన్నికల్లో పెద్దకడబూరు మండలంలో వైసీపీకి గణనీయమైన ఆధిక్యం ఉన్న నేపథ్యంలో.. 2024లో




టీడీపీకి మెరుగైన ఫలితం రావాలనే లక్ష్యంతో గ్రామం, మండల స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసేందుకు రామాంజనేయులు కృషి చేశారని ఆయన అనుచరులు చెబుతున్నారు.
అయితే ఎన్నికల ఫలితాల్లో రాఘవేంద్రరెడ్డి విజయం సాధించలేకపోయినా, ఎన్నికల సమయంలో పార్టీ కోసం పనిచేసిన వారికి భవిష్యత్తులో గుర్తింపు లభిస్తుందనే నమ్మకంతో రామాంజనేయులు తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని కార్యకర్తలు అంటున్నారు.మంత్రుల పర్యటనతో మరింత పెరిగిన చర్చఇటీవల నియోజకవర్గంలో మంత్రుల పర్యటన సందర్భంగా కూడా పెద్దకడబూరు గ్రామంలోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసి ఒకే వేదికపైకి తీసుకురావడంలో రామాంజనేయులు కీలకంగా వ్యవహరించారని ఆయన వర్గం చెబుతోంది.రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలో టీడీపీ విజయానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ పెద్దలు సూచించినట్లు కార్యకర్తలు పేర్కొంటున్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న వారికి తగిన గుర్తింపు ఉంటుందని నాయకత్వం హామీ ఇచ్చిందని కూడా వారు చెబుతున్నారు.

### సర్పంచ్ అయితే ప్రాధాన్యత ఏంటి?

ప్రస్తుతం పెద్దకడబూరు గ్రామంలో రామాంజనేయుల పేరు సర్పంచ్ అభ్యర్థిగా వినిపించడానికి ప్రధాన కారణం ఆయనకు ఉన్న రాజకీయ పరిచయాలకంటే ప్రజా సమస్యలపై గతంలో చేసిన పోరాటం, పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం, కార్యకర్తలను సమన్వయం చేసే సామర్థ్యం అని ఆయన అనుచరులు చెబుతున్నారు.
సర్పంచ్‌గా అవకాశం వస్తే గ్రామంలో తాగునీరు, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిలైట్లు, కాలనీల అభివృద్ధి వంటి ప్రాథమిక సమస్యలకు ప్రాధాన్యత ఇస్తాననే ఆలోచనతో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ఎన్నికల సమయం దగ్గరపడే కొద్దీ గ్రామంలో మరిన్ని పేర్లు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. తుది నిర్ణయం పార్టీ నాయకత్వం, స్థానిక సమీకరణాలు, రిజర్వేషన్‌పై ఆధారపడి ఉంటుంది.ఏదేమైనా.. పదవి లేకుండానే ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తిగా గుర్తింపు పొందిన రామాంజనేయులు.. ఇప్పుడు సర్పంచ్ రేసులో పేరు వినిపించే స్థాయికి రావడం పెద్దకడబూరు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ చర్చ ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

# మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్షే ఎస్సై శ్రీహరి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు రూరల్ వాహనదారులు ఎవరూ కూడా మద్యం తాగి డ్రైవింగ్ చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్డు భద్రతా నిబంధనలను విధిగా పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై శ్రీహరి ప్రజలను కోరారు.కొవ్వూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెనకనమెట్ట గ్రామం సెంటర్‌లో కొవ్వూరు రూరల్ ఎస్సై కె.శ్రీహరి మరియు సిబ్బంది కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పెనకనమెట్ట గ్రామానికి చెందిన సిర్రా సతీష్ మోటార్ సైకిల్‌పై మద్యం సేవించి వాహనాన్ని నడుపుతూ పట్టుబడ్డారు. ఎస్సై ఆయనను అదుపులోకి తీసుకుని బ్రీత్ అనలైజర్ మిషన్ ద్వారా పరీక్షించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది.దీంతో ముద్దాయిని సెకండ్ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మేజిస్ట్రేట్ సుంకవల్లి శ్రీరామ్ ఎదుట హాజరుపరచగా, ఆయనకు ఐదు రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు కొవ్వూరు రూరల్ ఎస్సై కె.శ్రీహరి రావు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవించడమే కాకుండా, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఒక్క క్షణపు నిర్లక్ష్యం జీవితాంతం క్షోభను మిగులుస్తుందని, చట్టపరంగా భారీ జరిమానాలు మరియు జైలు శిక్షలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# సిద్ది పల్లె సర్పంచును సన్మానించిన నరహరి

**నీలగిరి వార్త**

పాలకుర్తి మండలం బసంత్ నగర్ కు చెందిన పనికి పండ్ల నరహరి ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ లను హైదరాబాదులో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్రభారతిలో బీసీ టైమ్స్ మరియు పి నరహరి ఆధ్వర్యంలో బీసీల పోరుబాట పుస్తకం టు ఆవిష్కరణది పద్మశాలి సర్పంచుల ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవులు ఐఏఎస్ తొలివెలుగు రఘు ఆర్కే నాయుడు తదితరులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మమ్మల్ని సన్మానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సిద్దిపల్లి సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ ధన్యవాదాలు తెలిపారు.



# రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారదకి శుభాకాంక్షలు తెలిపిన.

## డీసీసీ అధ్యక్షుడు అయూబ్ .

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేడు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యశారద ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ అందజేసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారద జిల్లా అధ్యక్షుడు అయూబ్ కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనురాగానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి సోదరుడు తన సోదరీమణులకు అండగా నిలవాలని అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.సోదరీమణులతో రక్షాబంధనం కట్టించుకున్న సోదరులందరూ తమ తమ రంగాల్లో విజయాలు సాధించి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాద సతీష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బల్దియా కమిషనర్ వెంకన్నకు రాఖీ కట్టిన మహిళా సిబ్బంది.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బల్దియా మహిళా సిబ్బంది ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ టి.వెంకన్నకు రాఖీలు కట్టి, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ అనేది ప్రేమ, ఆత్మీయతకు ప్రతీక అని పేర్కొన్న కమిషనర్, బల్దియా కుటుంబ సభ్యులంతా పరస్పర గౌరవం, స్నేహభావంతో పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బంది ఉమ, ఇందిర, జ్యోతి, చందన, మమత తదితరులు పాల్గొన్నారు.



# అన్నపూర్ణ క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## బల్దియా కమిషనర్ వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో బల్దియా సహకారంతో హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ అన్నపూర్ణ భోజన కేంద్రాన్ని (రూ.5 భోజనం)ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భోజన కేంద్రం క్యాంటీన్ ద్వారా అందిస్తున్న భోజనం, పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, వడ్డించే విధానం తదితర అంశాలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. వినియోగదారులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి ఆహార నాణ్యతను పరిశీలించారు.అదేవిధంగా క్యాంటీ భోజనం చేస్తున్న వినియోగదారులతో కమిషనర్ నేరుగా మాట్లాడి భోజనం రుచి, నాణ్యత, అందిస్తున్న సేవలు, పరిశుభ్రతపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రూ.5కే అందిస్తున్న భోజనం నాణ్యంగా, రుచికరంగా ఉండేలా నిర్వాహకులు నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, పేదలు ఇతరులకు అందుబాటులో ఉండే ఈ సేవలో ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆహార పదార్థాలను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వినియోగించాలని సూచించారు.కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన .

## మాజీ మేయర్ గుండు సుధారాణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మాజీ రాజ్యసభ సభ్యురాలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గుండు సుధారాణి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖామంత్రి దనసరి అనసూయ సీతక్క తో కలిసి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో ఎనుముల రేవంత్ రెడ్డి కి రాఖీనీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసినారు.



## 40వ డివిజన్ రుద్రమాంబ విగ్రహం ప్రాంతంలో. బల్దియా శానిటేషన్ విభాగం కార్మికుల సహకారంతో.

# పిచ్చి మొక్కలను శుభ్రం చేయించిన.

## 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాఖీ పండుగ రోజున 40 డివిజన్లోని రుద్రమాంబ విగ్రహం ప్రక్క సందులో కరీమాబాద్ వాటర్ ట్యాంక్ నుండి ఉర్సు బైపాస్ రోడ్డు వెళ్ళు దారిలో తాళ్ళ దర్గా ఎదురుగా గల కాలనీలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి దోమలు కుట్టడం వలన అనారోగ్య పాలవుతున్నామని పాములు తిరగడం వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారని చిన్న పిల్లలు బయటకు రాలేని పరిస్థితి ఉందని; కొన్నిచోట్ల రోడ్లపై విపరీతంగా పిచ్చి మొక్కలు పెరగడం వలన నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవికి ఫిర్యాదు చేసినందున మహానగర పాలక సంస్థ శానిటేషన్ అధికారులకు మరుపల్ల రవి తెలియపరచి వారు పంపించిన డోజర్ ద్వారా చేస్తున్న పనులను మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించినారు జవాన్ ఆదామ్ స్థానికులు రాజశేఖర్ గౌడ్ సురేష్ మల్లయ్య లు ఉన్నారు.



## వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో.

# ఘనంగా రాఖి సంబరాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో రాఖీ సంబరాలు ఏర్పరచడం జరిగింది రాఖీ సంబరాలకి మహిళా విభాగం కార్యదర్శి గార్లపాటి శ్రీలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ . గత ఐదు సంవత్సరాల నుండి ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో రక్షాబంధన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ రక్షాబంధన్ సోదరీ సోదరీమణులకు రక్షించుకునే విధంగా ఏర్పాటు అయినది రక్షాబంధన్ అమ్మానాన్న అనే పేర్లు ముందు అక్షరాలు అన్న అనే పదానికి నిదర్శనం కనుక సంబంధాన్ని పెంపొందించుకునే విధంగా ఉండాలని దీనికి మహిళా విభాగం చేస్తున్న దానికి మా వంతు కృషిగా మేము తప్పక మీకు అండదండగా ఉంటామని మీరు మేము కలిసి ఈ దేశ రక్షణకు ఉందామని మన సాంప్రదాయాన్ని మన పిల్లలకు కూడా తీసుకెళ్లాలని ఆ సంబంధాల్ని బలపించుకునే విధంగా రక్త బంధాన్ని పెంచుకునే విధంగా ఉండాలని వారు కోరుతూ జిల్లాల ఉండబడే ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు రక్షాబంధన్ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి. తాటి పెళ్లి రాజమణి అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ తాటి పెళ్లి సుప్రియ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోరంట్ల సంపూర్ణ ఉపాధ్యక్షురాలు గీతా రజిత శిరీష వనజ రాజమణిలు తోపాటు పదిమంది మహిళలు పాల్గొని మహాసభ జిల్లా అధ్యక్షులు . దుబ్బ శ్రీనివాస్ ఓల్లం సదాశివుడు యదా రవికుమార్ సోమా అశోక్ సుద్దాల రమేష్ పుల్లూరు రఘు మురళి రాజు మూర్తి సుధాకర్ వీరేందర్. శ్యాంబాబు సుజాత రమా స్రవంతి స్వరూప తో పాటు 100 మంది పాల్గొని . రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు.



# ప్రారంభమైన సుందరకాండ పారాయణం.

## రావణాసురుడు అపర శివభక్తుడు కానీ ప్రతికూల లక్షణాలతో శ్రీరాముడి చేత మోక్షం పొందినాడు.

## శ్రీ గట్టు అరుంధతి రంగాచార్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వేదాంత పండితులు శుక్రవారం ఉదయం శ్రీ గోవింద రాజుల గుట్ట క్షేత్ర పాలకుడు శ్రీ అభయాంజ నేయస్వామి ఆలయంలో శ్రీసుందరాకాండ పారాయణం రామానుజ రోజుల సుందరకాండ పారాయణ చాతుర్మాస్య వ్రత దీక్షలో భాగంగా శ్రీ గోవిందరాజుల గుట్టలో ఉ.వే.పండితులు. శ్రీగట్టు అరుంధతి రంగాచార్య వారి ప్రవచనాలు మొదటి రోజు సుందరకాండ పారాయనం 15 ఆవృత్తులు చెప్పినారు శ్రీ ఆంజనేయుడు లంకకు వెళ్లిన క్రమం, అణువణువూ సీతమ్మ జాడకై వెతుకుతూ రవాణాసుర మందిరం చూడటం, కుబేరుడి వద్ద దొంగిలించిన పుష్పక విమానం పరిశీలించడం, సీతమ్మ జాడ అణువనువు చూసినా దొరకపోవడం అపుడే ఆచంచలమైన భక్తితో శ్రీరామా అని మనస్సులో తలచుకొని మళ్ళీ గాలించగా సీతమ్మ జాడ తెలిసినది, అంటే ఏ కార్యం ఎవరైనా చెయ్యాలి అంటే దాని వెనక దైవ భలం లేనిది ఏది కాదు అని ఈ సందర్భంగా చెప్పారు, రావణుడు ఒక ఉత్తమ జ్ఞాని అని, అపర శివభక్తుడు, లంకా నగరానికి శక్తి వంతమైన రాజు, కైలాస పర్వతాన్ని ఎక్కిన మహా భళశాలి, కానీ వికృత చెస్టతో సీతామహాలక్ష్మీ ని అపహారించి లంకకి అపకీర్తి తెచ్చి శ్రీరాముడి చేతిలో మోక్షం పొందినవాడు, అని ముగింపు చేసినారు, అట్లాగే సాయంత్రం గోవిందాంద్రి సేవాదల్ వారి పర్యవేక్షణలో గిరిప్రదక్షిణ చేశారు, సుమారు 500 మంది హాజరయ్యారు, ఇట్టి కార్యక్రమం లో గుట్ట, అర్చకులు, చాత్తాద శ్రీవైష్ణవ బంధువులు, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.



# కేంద్ర నూతన విద్యుత్ చట్టంతో తీవ్ర నష్టం.

## రైతులపై భారాలు మోపే విద్యుత్ డిస్కంలను విరమించుకోవాలి.

## బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల 26వ వర్ధంతి కార్యక్రమంలో .

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజలపై భారాన్ని వేసి ప్రైవేటీకరించే ప్రక్రియలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెస్తున్న నూతన విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఎం సి పి ఐ యు నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బషీర్ భాగ్ విద్యుత్ అమరవీరులు రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామిల 26వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట ఓంకార్ భవన్ లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని విద్యుత్ ప్రైవేటీకరణ చార్జీల పెంపును నిరసిస్తూ 9 వామపక్ష పార్టీలు ఏకతాటిపైకి వచ్చి విరోచితంగా పోరాడాయని ఈ క్రమంలో ఆగస్టు 28న చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే లక్షలాదిమంది ప్రజానీకం కదిలి అప్పటి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారని అందులో భాగంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో వందలాది మందికి గాయాలై ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని దాంతో దిగివచ్చిన ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవడమే కాకుండా ఇప్పటివరకు కరెంటు చార్జీలు పెంచలేదని అన్నారు. కానీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నూతన విద్యుత్ చట్టం పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తూ విద్యుత్తును కేంద్రం పరిధిలోకి తీసుకొని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు అలాగే రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం డిస్కంల పేరుతో రైతులపై భారాలు మోపేందుకు ప్రయత్నిస్తుందని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం ప్రజలు అప్రమత్తమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విద్యుత్తు విధానాలను నిరసిస్తూ బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం డివిజన్ నాయకులు మొర్రి శ్రీను భూమ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అరవింద పబ్లిక్ స్కూల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులు గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, రక్షణకు ప్రతీకగా ఈ రక్షాబంధన్ పండుగను జరుపుకుంటామని అన్నారు. రక్షాబంధన్ రోజున సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, అతని సుఖసంతోషాలను కోరుకుంటుంది. సోదరుడు తన సోదరిని ఎల్లప్పుడూ గౌరవిస్తూ, అవసరమైనప్పుడు అండగా ఉంటానని భరోసా ఇస్తాడు. అయితే రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదు. ఒకరినొకరు గౌరవించుకోవడం, ప్రేమించుకోవడం, కష్టసమయంలో అండగా నిలవడం ఈ పండుగ యొక్క అసలైన సందేశం. మన పాఠశాలలో కూడా మనమందరం ఒక కుటుంబంలా ఉండాలి. అబ్బాయిలు, అమ్మాయిలు అనే తేడా లేకుండా ఒకరినొకరు గౌరవించాలి. స్నేహితులకు సహాయం చేయాలి. ఎవరినీ అవమానించకూడదు, బాధపెట్టకూడదు. ముఖ్యంగా మన సోదరీమణుల పట్ల గౌరవం, బాధ్యత, మంచి మనసుతో వ్యవహరించాలి. రాఖీ మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది అదే రక్షణ అంటే కేవలం కాపాడటం మాత్రమే కాదు. ప్రేమతో, గౌరవంతో, బాధ్యతతో ఒకరి పక్కన మరొకరు నిలబడటం. ఈ పవిత్రమైన రోజున ప్రతి విద్యార్థి మంచి స్నేహితుడిగా, మంచి సోదరుడిగా, మంచి సోదరిగా ముఖ్యంగా మంచి మనిషిగా ఎదగాలని తెలిపారు. ఈ రక్షాబంధన్ పండుగ మీ అందరి జీవితాల్లో ప్రేమ, ఆనందం, ఐక్యత, సంతోషాలను నింపాలని కోరారు. ఈ సందర్భంగా అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# న్యూ కౌంటిల్యాజ్ సెయింట్ ఆమెన్ రక్షాబంధన్ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కరీమాబాద్ ప్రాంతంలో గల న్యూ కౌటిల్య సెయింట్ ఆమెన్ హై స్కూల్లో రక్షాబంధన్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ కోడం శ్రీధర్ హాజరయ్యారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనము దేశానికి రక్ష అని నినాదించి అనంతరం రాఖీలు కట్టుకొని సోదర భావాన్ని పెంపొందించారు. కోడం శ్రీధర్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతిరూపం రక్షాబంధనం అని , ఇది పురాణాల నుంచి వస్తున్న ఆచారమని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు సబిత మాట్లాడుతూ పాఠశాలలోనే కాకుండా నిజజీవితంలో ప్రతి ఒక్కరితో సోదర భావంతో మెలగాలని తమ జీవితాలను ఆనందమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమారు 800 మంది విద్యార్థినీ విద్యార్థులు రాఖీలు కట్టుకున్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మతాలకు అతీతంగా రాఖీ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం రాఖీ పండుగ సందర్భంగా కాలనీలో ఉంటున్న ముస్లిం సోదరీమణి మమ్మద్ జులేఖ రంగసాపేట డెవలప్మెంట్ సొసైటీ కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథ కాలనీలో రవీందర్ నివాసంలో సోదరీమణి మహమ్మద్ జులేఖ రాఖి కట్టినారు అనంతరం రవీందర్ దంపతులు చీర పెట్టి ఆహ్వానించినారు.



# పోలీసులను అడ్డుపెట్టి పాలిటెక్నిక్ వ్యవస్థను పతనం చేయడం తగదు.

## జీవో 97 ని తక్షణమే రద్దు చేయాలి.

## తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఎసి రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ పతనానికి దారితీసే జీవో 97 రద్దుచేయాలని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు గురువారం రోజున సంఘీభావం ప్రకటించడానికి వస్తున్న క్రమంలో పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావును పోలీసులు అడ్డుకోవడం సమంజసం కాదని, వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించతలపెట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావ ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన కళాశాల పూర్వ విద్యార్థి, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి అయిన నన్ను పోలీసులు గురువారం ఉదయాన్నే వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో అక్రమంగా అరెస్టు చేసి సాయంత్రంవరకూ స్థానిక మట్టెవాడ పోలీస్ స్టేషన్ యందు నిర్బంధించడం దారుణమని మేకల అక్షయ్ కుమార్ అన్నారు. ఈ విధంగా పోలీసుల నిఘా నిర్బంధాలతో పాలిటెక్నిక్ పరిరక్షణ ఉద్యమాన్ని అణగదొక్కాలని చూడడం మానుకుని తక్షణమే జీవో 97 ని ప్రభుత్వం భేషరతుగా రద్దు చేయాలని మేకల అక్షయ్ కుమార్ డిమాండ్ చేసారు.




# ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన.

## తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రికి రాఖీ కట్టి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో.

# వైభవంగా పవిత్రోత్సవాల ముగింపు వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుపబడుతున్న పవిత్రోత్సవాలు నేటితో ముగిశాయి. శుక్రవారం పవిత్రోత్సవక్రతు మహాపూర్ణాహుతి జరుపబడిన అనంతరం అమ్మవారికి పవిత్ర ధారణం జరిపి భక్తులను దర్శనానికి అనుమతించారు. వందలాది మంది భక్తులు పవిత్రలు అలంకరింపబడిన అమ్మవారిని దర్శించి తన్మయత్వంతో పులకించిపోయారు. భద్రకాళీ శరణం మమ అనే నామస్మరణతో దేవస్థానం మారుమ్రోగింది.సంవత్సరం మొత్తంలో అమ్మవారికి జరుపవలసిన పూజారాధనలలో అర్చకులవల్లగానీ, భక్తుల వల్లగానీ, అధికారుల వల్లగాని సంభవించిన లోటుపాట్లు తెలిసీతెలియక జరిగిన అపచారములవల్ల సంక్రమించిన పాపము తొలగిపోయి శుద్ధిసంపాదనంతో పాటు అమ్మవారికి జరుపబడిన సంవత్సర ఆరాధనా సంపూర్ణ ఫలప్రాప్తి జరిగి లోకకళ్యాణం కోసం ఈ పవిత్రోత్సవాలను దేవాలయాలలో జరుపుతారు. దేశం మొత్తంలో శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయం వైదికాగమ శాస్త్రానుసారం జరుపబడే పూజావిధానానికి అథారిటీగా ప్రజలు చెప్పుకుంటారు. ఇక్కడ జరిగే ఏ క్రతువైనా, ఉత్సవమైనా, ఆరాధనకైనా శాస్త్రాధారం తప్పకుండా ఉండితీరుతుంది. కాబట్టి వైదిక ఆగమ అనుయాయులు భద్రకాళీ గుడి సంప్రదాయాన్నే ఆచరణలో పెట్టుకుంటారు.శుక్రవారం శ్రావణ పౌర్ణమి, రక్షాబంధన కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులకు పురోహితులు రక్షాబంధాన్ని జరిపారు. శ్రావణ పౌర్ణమి రోజున పురోహితుడు ప్రజలకు రక్షాబంధనాన్ని జరపాలని భవష్య పురాణంలో ఉన్నట్లు ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఇంట్లో ఆడపడుచులతో ఆచారం ప్రకారం జరుపుకున్ననూ శాస్త్ర పద్ధతిని అనుసరించి మంత్రోచ్చారణతో పురోహితుడి చేత రక్షాబంధనం జరుపుకోవడం భక్తులు అదృష్టంగా భావించారు. ఈరోజు శుక్రవారం కూడా కావడంతో ఉదయం నుండే అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.



# శిశుగృహంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..

## చిన్నారులతో రాఖీలు కట్టించుకున్న జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి

నీలగిరి వార్త

కరీంనగర్ శిశుగృహంలోని చిన్నారులతో కలిసి జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులకు రాఖీలు కట్టించి, వారికి స్వయంగా మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ ప్రేమకు దూరంగా ఉన్న శిశుగృహ పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా సాగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రాకతో పిల్లలంతా ఎంతో ఆనందంగా, సందడి చేస్తూ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ వాత్సల్య ప్రొటెక్షన్ ఆఫీసర్ పూదరి శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సుందరగిరి సాయికిరణ్ గౌడ్, శిశుగృహ ఏఎన్ఎం మెట్టు రమాదేవి, కౌన్సిలర్ కీర్తి, శిశుగృహ ఆయాలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు




# రాఖీ పౌర్ణమి సందర్భంగా రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నీలగిరి వార్త

రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే భక్తులకు అన్నప్రసాద పంపిణీ రామాలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్...శ్రావణ మాసం రాఖీపౌర్ణమి సందర్భంగా శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పౌర్ణమి రోజు విష్ణు స్వరూపమైన సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో వ్రతాలు చేయడం, సూక్ష్మంలో మోక్షమార్గం పొందుటకు సులువైన మార్గమని తెలిపారు. రామాలయంలో భక్తులచే సామూహికంగా 12 మంది జంటలచే వ్రతాలు నిర్వహించి, అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెల పౌర్ణమికి సామూహికంగా వ్రతాలు ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు.పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ



చేశారు.వివిధ ప్రాంతాల నుండి 450 మందిభక్తులు పాల్గొన్నరాని తెలిపారు.రామాలయ భజన మండలి,నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులచే ప్రత్యేక భజనలు చేశారు.ఈ కార్యక్రమంలో కందాడై శ్రీనివాసచార్యులు, కరుణశ్రీ ,అర్థం రవీందర్,మల్లేష్, గొల్ల రాములు,రమాదేవి,శారద,భక్తుల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దారం కాదు అనుబంధాల బంధం.

## ఘనంగా రాఖీ వేడుకలు.

నీలగిరి వార్త



అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ కమాన్ పూర్ మండలం లో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం జూలపల్లి పేరా పల్లి రొంపి కుంట నాగారం పెంచికలపేట సిద్దిపల్లె తదితర గ్రామాల్లో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చి ఆయా గ్రామాల్లోని తమ సోదరులకు రాఖీలు కట్టారు. దీంతో సోదరులు తమ చెల్లెలకు అక్కలకు దక్షిణ సమర్పిం చారు. దీంతోపాటు గ్రామాల్లో రాఖీ పండుగ సందడి నెలకొంది. అలాగే తమ తమ బంధువుల సోదరుల గ్రామానికి వెళ్లేందుకు బస్సులు కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడి ఓ ప్రియాంక, ఎంపీ ఓ సౌమ్య, గిదవార్ స్రవంతి, సర్పంచులు పల్లె మాధవి నారాయణ, బంగారు కళ్యాణి మహేష్, పోల్ దాసరి వనిత

# కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బీఆర్ఎస్ సమరభేరి...

## పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, గండ్ర జ్యోతి.

నీలగిరి వార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పాలనలో జరిగిన మోసాలు, నెరవేర్చని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమం పై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ ఉ జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.... సెప్టెంబర్ 2వ తేదీ నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు ఎంతవరకు అమలు చేశారో ప్రజలకు వివరించాలని, అమలుకు నోచుకోని హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో బాకీ కార్డులతో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన తీరును ఎండగట్టాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఏం చేసిందో, ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసిందో ప్రజల ముందు స్పష్టంగా ఉంచాలని అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని బాకీ కార్డుల ద్వారా తెలియజేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు



# గనుల శాఖ అధికారిపై ఏసీబీ కేసు.. భారీగా ఆస్తులు గుర్తింపు.

నీలగిరి వార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజుపై ఆదాయా నికి మించిన ఆస్తుల కేసు నమోదు అయిం ది.అవినీతి, అనుమానాస్పద మార్గా ల్లో ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు వచ్చాయి.జయరాజు, బంధువులు, సహచరుల కు సంబంధించిన 8 ప్రాంతాల్లో ఏసీబీ సో దాలు నిర్వహించారు.ఈ సోదాల్లో ఇప్ప టివరకు రూ.3.06 కోట్లకు పైగా ఆస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. బోడుప్పల్‌లో రూ.40 లక్షల విలువైన +o2 భవనం ఖాందీ కాలనీలో రూ.32.81 లక్షల విలు వైన ఫ్లాట్ కీసర, తుంగతుర్తి, తూప్రా న్, సూర్యాపేటలో 5 ప్లాట్లు 3.21 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తింపు సోదాల్లో రూ.10.03 లక్షల నగదు స్వాధీనం LIC, Max Life ఖాతాల్లో రూ.19.86 లక్షల పొదుపులు మూడు కార్లు, రెండు బైక్స్.. విలువ రూ.40 లక్షలు పోస్టాఫీస్ ఖాతాలో రూ.20.86 లక్షలు 629 గ్రాముల బంగారు ఆభరణాలు.. విలువ రూ.37.23 లక్షలు గృహోపకరణాల విలువ రూ.10.67 లక్షలు మూడు బ్యాంకు ఖాతాల్లో రూ.71.27 లక్షల నిల్వలు అధికారి డ్రైవర్ బ్యాంక్ ఖాతా నుంచి కుమార్తె ఖాతాకు రూ.24.80 లక్షల బదిలీలు ఇసుక రవాణా, సంబంధిత కార్యకలాపాల్లో ఉన్నవారి నుంచి డబ్బులు వసూలు చేసి బదిలీ చేసినట్లు డ్రైవర్ వాంగ్మూలం రూ.24.80 లక్షల లావాదేవీల మూలం, స్వభావం, ఉద్దేశ్యంపై ఏసీబీ దర్యాప్తు గుర్తించిన ఆస్తుల మొత్తం విలువ రూ.3,06,53,177 అదనపు ఆస్తులపై ఏసీబీ అధికారులు తదుపరి ధృవీకరణ కొనసాగింపు స్థిరాస్తుల మార్కెట్ విలువ పత్రాల విలువ కంటే ఎక్కువగా ఉండే అవకాశం అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(1)(బి) 13(2) కింద కేసు

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు

## కమీషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

నీలగిరి వార్త

ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగుల సోదరీమణులు పుష్పలత, స్వర్ణలత, అరుణలతలు గంగుల కమలాకర్‌తో పాటు వెంకన్న, సుధాకర్‌లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కుటుంబ సభ్యులు, తదుపరి తరాల వారు కూడా రాఖీ వేడుకల్లో పాల్గొనడంతో గంగుల నివాసంలో పండుగ సందడి నెలకొంది. ప్రతి ఏటా రాఖీ పండుగ రోజున కుటుంబ సభ్యులంతా కలుసుకోవడం తమ ఆనవాయితీ అని



# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో వృక్ష బంధన్

## చెట్టుకు కట్టిన రాఖీ మన బాధ్యతకు

## - ప్రకృతి మన భవిష్యత్తుకు గుర్తు -

## క్లబ్ అధ్యక్షురాలు డా శరణ్య యాదవ్

నీలగిరి వార్త.

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో వృక్ష బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ రాఖీ అంటే కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయతకు గుర్తు మాత్రమే కాదని, మనకు ప్రాణవాయువును అందిస్తూ జీవనానికి ఆధారంగా నిలుస్తున్న ప్రకృతిని రక్షించాలనే బాధ్యతకు కూడా ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.చెట్లు మన జీవితానికి ఎంతో అవసరమైన ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చెట్లకు రాఖీలు కట్టి, చెట్లు మనకు ప్రాణవాయువును అందిస్తున్నందుకు వాటిని కాపాడుతూ ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి ఉంటామని పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు.చెట్లను కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని, పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని లయన్స్ క్లబ్ సభ్యులు కోరారు.



# రొంపి కుంట కళాకారునికి పురస్కారం.

నీలగిరి వార్త

కమాన్ పూర్ మండలం రొంపిగుంట గ్రామానికి చెందిన పులిపాక బానయ్య కు పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు తెలంగాణ ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో పులిపాక బానయ్య అను నన్ను తెలంగాణ ఉద్యమ జానపద కళాకారుల సంఘం పెద్దపెల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపెల్లి జిల్లా నందన గార్డెన్లో సన్మానించడం జరిగింది తెలంగాణ సాధన కోసం అనేక స్టేజీలపై ఆడి పాడిన కళాకారులను గుర్తించి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్వోస్ వెంకన్న నకిరేకంటి కిరణ్ కుమార్ దరువు అంజన్న ఎండి రజాక్ కలవేని రాణి పుష్పలత గాజుల రమేష్ చిలుక సమ్మన్న తదితరులు పాల్గొనడం జరిగింది.



# రొంపి కుంట కళాకారునికి పురస్కారం.

నీలగిరి వార్త



కమాన్ పూర్ మండలం రొంపిగుంట గ్రామానికి చెందిన పులిపాక బానయ్య కు పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు తెలంగాణ ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో పులిపాక బానయ్య అను నన్ను తెలంగాణ ఉద్యమ జానపద కళాకారుల సంఘం పెద్దపెల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపెల్లి జిల్లా నందన గార్డెన్లో సన్మానించడం జరిగింది తెలంగాణ సాధన కోసం అనేక స్టేజీలపై ఆడి పాడిన కళాకారులను గుర్తించి సన్మా నించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్వోస్ వెంకన్న నకిరేకం టి కిరణ్ కుమార్ దరువు అంజన్న ఎండి రజాక్ కలవేని రాణి పుష్పలత గాజుల రమేష్ చిలుక సమ్మన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ ఉద్యమ అమరవీరులకు రెడ్ సెల్యూట్

## బషీర్బాగ్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ రంగ పరిరక్షణకు మరో పోరాటం : సీపీఎం

నీలగిరి వార్త

బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో సీపీఎం తాండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యమంలో పోలీసు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం తాండూర్ మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ.. విద్యుత్ లేకుండా ఆధునిక జీవితం ఒక్క అడుగు కూడా ముందుకు సాగదని అన్నారు. నీటి సరఫరా, వ్యవసాయం, విద్య, వైద్యం, దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు సామాన్యుల జీవనానికి విద్యుత్తే ప్రధాన ఆధారమన్నారు. అలాంటి విద్యుత్ ప్రజల హక్కా? లేక కార్పొరేట్ల సొత్తా? అనే ప్రశ్న మరోసారి ముందుకు వచ్చిందని పేర్కొన్నారు.26 ఏళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బషీర్బాగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారని గుర్తుచేశారు. ఆ ఉద్యమాన్ని అణచివేసేందుకు జరిగిన పోలీసు కాల్పుల్లో బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగం విద్యుత్ రంగాన్ని ప్రజల ప్రయోజనాల కోసం కాపాడుకునే పోరాటానికి చిరస్మరణీయ స్ఫూర్తిగా నిలిచిందన్నారు.నేడు విద్యుత్ రంగంపై కార్పొరేట్ ఆధిపత్యం పెరుగుతున్న నేపథ్యంలో బషీర్బాగ్ అమరవీరుల త్యాగాలు మరోసారి ప్రజలకు దిశానిర్దేశం చేస్తున్నాయని రాజారాం అన్నారు. విద్యుత్తును ప్రజాసేవగా కాపాడుకునేందుకు విశాల ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకువస్తున్న సంస్కరణలను రైతులు, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యుత్ ధరలను మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పెంచుకునే విధానాలు అమల్లోకి వస్తే భవిష్యత్తులో సామాన్య వినియోగదారులపై తీవ్ర భారం పడే ప్రమాదం ఉందన్నారు.డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలు పెరుగుతున్న విధంగానే విద్యుత్ చార్జీలు కూడా తరచూ పెరిగే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ప్రతిపాదనలను, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బషీర్బాగ్ ఉద్యమ స్ఫూర్తితో మరో ప్రజా పోరాటానికి సీపీఎం సిద్ధమవుతోందని దాగం రాజారాం స్పష్టం చేశారు.ఈ సంస్మరణ సభలో కొమ్మకేత, దుర్గం నాన్నయ్య, జైనేని రాజయ్య, కే. రాజయ్య, చింతపురి లక్ష్మణ్, ధర్మరాజుల వెంకటేశం, రవీందర్, కామెరా బాపు, షబీర్, లక్ష్మయ్య, ఉడ్నాల చందు, చంద్రగిరి తిరుపతి, మాడిపెల్లి చందు, తమ్ముల వేణి శ్రీను తదితర సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# చేయూత పింఛన్లకు దరఖాస్తుల పిలుపు

## ఆగస్టు 31తో ముగియనున్న గడువు.. అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

## వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు సహా పలు వర్గాలకు అవకాశం -- ఎంపీడీఓ ఎం. శ్రీకాంత్

నీలగిరి వార్త




అర్హులైన నిరుపేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన వారు ఎలాంటి ఆలస్యం చేయకుండా ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని మణుగూరు మండల అభివృద్ధి అధికారి ఎం. శ్రీకాంత్ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, దివ్యాంగులు, రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు, బోదకాలు వ్యాధిగ్రస్తులు, చేనేత కార్మికులు, హెచ్ఐవీ బాధితులు తదితర అర్హత కలిగిన వర్గాల వారు చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

### 31వ తేదీ తర్వాత అవకాశం ఉండదు...?

దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 31వ తేదీతరం దరఖాస్తుల విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఎక్కడ దరఖాస్తు చేయాలి...?

అర్హులైన లబ్ధిదారులు సమీపంలోని ఎంపీడీఓ కార్యాలయం లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుతో పాటు సంబంధిత అర్హత ధ్రువపత్రాల ప్రతులను జతచేసి గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని అధికారులు సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పింఛన్ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీఓ ఎం. శ్రీకాంత్ కోరారు.

# పద్మశాలి సర్పంచ్‌లకు ఘన సన్మానం

## రాజీవ్‌నగర్ సర్పంచ్ మామిడాల లలిత --రాజేశంకు ఘన అభినందనలు

నీలగిరి వార్త

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బీసీ టైమ్స్, జన అధికార సమితి సంయుక్త ఆధ్వర్యంలో పద్మశాలి సర్పంచ్‌ల ఆత్మీయ అభినందన, సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌నగర్ గ్రామ సర్పంచ్ మామిడాల లలిత--రాజేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, బీసీ టైమ్స్ సంపాదకులు సంగెం సూర్యారావు, కాంగ్రెస్ నాయకులు ఎరవర్తి అనిల్ కుమార్, తొలివెలుగు రఘు, కాళోజి శ్రీనివాస్, జనసేన నాయకులు సాగర్ తదితరులు రాజీవ్‌నగర్ గ్రామ సర్పంచ్ మామిడాల లలిత--రాజేశంను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేస్తూ ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలి సర్పంచ్‌లకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పరికిపండ్ల నరహరి హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్‌లకు సూచించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# అభినందించిన అంబేద్కర్ సంఘ నాయకులు.

నీలగిరి వార్త.

కమాన్ పూర్ మండలం అంబేద్కర్ సంఘ నాయకుడు పోనగంటి రాయనరసును అంబేద్కర్ సంఘ నాయకులు దాసరి రామస్వామి, అంబటి కనకయ్య, నక్క శంకర్, పొన్నగంటి రవి, గుడిసెల స్వామి, సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్ తదితరులు అభినందించి ఘనంగా సన్మానించారు.కృషి కల్చరల్ ఆర్ట్స్ అకాడమిగోదావరిఖని వారు 22 ఆగస్టు 2026శనివారం నాటి రోజున ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని పురష్కరించుకుని వివిధ కళా రంగాలలో పనిచేస్తున్నటువంటి కళాకారులను గుర్తించి2026 జానపద పురస్కారాలు అందించడం జరిగినది. ఈయొక్క పురస్కారాన్ని తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ కళాకారునిగా చురుకైన పాత్ర పోషించిన మరియు దళిత బహుజన గాయకునిగా చురుకైన పాత్ర పోషిస్తున్న మానవ వికాస వేదిక కళా మండలి నాయకునిగా మానవ వికాస వేదిక జిల్లా గౌరవ అధ్యక్షునిగా మరియు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకునిగా కమాన్ పూర్ వాస్తవ్యులు అయిన పొనగంటి రాజ నర్సు ఈ యొక్క జానపద 2026 పురస్కారాన్ని అందుకోవడం జరిగినది. కళాకారునిగా నాయకునిగా పనిచేస్తున్న రాజనర్సన్నకు ఈ పురస్కారం రావడం మా అందరికీ సంతోషంగా ఉంది. ఈ సందర్బంగా ఆల్



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు

నీలగిరి వార్త

ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగుల సోదరీమణులు పుష్పలత, స్వర్ణలత, అరుణలతలు గంగుల కమలాకర్‌తో పాటు వెంకన్న, సుధాకర్‌లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కుటుంబ సభ్యులు, తదుపరి తరాల వారు కూడా రాఖీ వేడుకల్లో పాల్గొనడంతో గంగుల నివాసంలో పండుగ సందడి నెలకొంది. ప్రతి ఏటా రాఖీ పండుగ రోజున కుటుంబ సభ్యులంతా కలుసుకోవడం తమ ఆనవాయితీ అని సోదరీమణులు తెలిపారు.



# అన్నాచెల్లెళ్ల దృఢమైన బంధానికి చిహ్నం రక్షాబంధన్..యాదగిరి సునీల్ రావు

నీలగిరి వార్త



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమా నురాగాలకు, ఆత్మీయ బంధానికి రక్షాబం ధన్ పండుగ సజీవ ప్రతీక అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పేర్కొన్నారు. రక్షాబంధన్ పండగను పురస్క రించుకొని అన్నాచెల్లెళ్ల అనురాగా నికి, ఆత్మీయ బంధానికి ప్రతీకగా కరీంనగర్ లోని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీం నగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారి క్యాంప్ కార్యాలయంలో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు సుదగోని మాధవి కృష్ణ గౌడ్, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్ గారితో పాటు బ్రహ్మకుమారీస్ సోదరీమణులు భగత్ నగర్ కు చెందిన కవిత ఇతర మహిళా సోదరీమణులు అందరూ క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి, యాదగిరి సునీల్ రావు గారికి రాఖీలు కట్టి హృదయపూర్వక రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై ఎనలేని ప్రేమను, అభిమానాన్ని చూపి రాఖీలు కట్టిన సోదరీమణులందరికీ యాదగిరి సునీల్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిలపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

నీలగిరి వార్త

కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల అభివృద్ధియే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.శుక్రవారం వార్డు కౌన్సిలర్ పాశం శ్రీను నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు.బిఆర్ఎస్ కార్యకర్త మాదాల ఉపేందర్ గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయారని, ఆయన స్థాయి ఏంటో తెలుసుకొని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలపై విమర్శలు చేయాలని హితవు పలికారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏవైనా సందేహాలు ఉంటే బాధ్యతాయుతంగా ప్రశ్నించాలే తప్ప,స్వార్థ రాజకీయాల కోసం వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ నియోజకవర్గంలో సాగించిన దందాలు, అక్రమాలపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత రావడం వల్లే బిఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించి ఓడించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.నాయకులు ఇప్పటికైనా హద్దుమీరి మాట్లాడటం మానుకోకపోతే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో నాయకులు ఈదుల కృష్ణయ్య, కట్టబోయిన శ్రీనివాస యాదవ్, గుండెల సూర్యనారాయణ యాదవ్, మోదెం సైదుబాబు, కోట హరీష్, చీదెళ్ల హనుమంతరావు,యలగందుల శ్రీను, చింతలపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వికలాంగుల ఆవిర్భావ దినోత్సవం:

నీలగిరి వార్త

రామడుగు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించిన మందకృష్ణ మాదిగ పోరాటం వలనే 200 నుంచినాలుగు వేయిల వరకు పెరిగిన వికలాంగుల పింఛను రూపాయలు 4000 నుండి 6000 వరకు పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ వికలాంగుల ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీస్ మండల ఇంచార్జి తడగొండ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షులు కనకాల జనార్దన్ బోయిని రవీందర్ కాడే కనుకయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు రేణుకుంట అశోక్ మధు దళిత సంఘ నాయకులు వీరయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కు రాఖీ కట్టిన కార్యాలయ సిబ్బంది.

నీలగిరి వార్త:

రాఖీ పండుగను పురస్కరించుకుని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కలెక్టరేట్ మహిళా సిబ్బంది జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహోదరత్వం, ఆత్మీయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ ప్రాశస్త్యాన్ని స్మరించుకున్నారు. కార్యాలయ విధుల నిర్వహణలో జిల్లా కలెక్టర్ అందిస్తున్న మార్గదర్శకత్వం, సహకారానికి మహిళా సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మహిళా అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి సంక్షేమం, భద్రతకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సీనియర్ సహాయకులు విజయ, అనురాధ, సుమలత, జూనియర్ సహాయకులు మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి రాఖీ కట్టిన సోదరి

నీలగిరి వార్త



రాఖీ పౌర్ణమి సందర్భంగా నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి ఆయన సోదరి ఇందిర రాఖీ కట్టారు .అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిదర్శనమని మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు .భారతీయ సంస్కృతిలో కుటుంబ అనుబంధాలకు ప్రథమ ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు .ప్రతి ఒక్కరూ రాఖీ పండుగను సంతోషంగా, ఆనందోత్సాహాలతో జరుపుకో వాలని ఆకాంక్షించారు.

# మంత్రికి రాఖీ కట్టిన మాజీ ఎంపీటీసీ.

కమాన్ పూర్ ప్రజా క్రాంతి ఆగస్టు 28.

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ రాణి బాలాజీ రాఖీ కట్టారు. హైదరాబాదులో ఐటి శాఖ మాత్యులు శ్రీధర్ బాబు కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసి , అలాగే వారి ప్రథమ కుమారుడి వివాహ ఆహ్వాన పత్రిక ఇచ్చి వివాహానికి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కొత్తపల్లి రైల్వే స్టేషన్ సమస్యలపై డీఆర్‌ఎంకు వినతి

నీలగిరి వార్త

కొత్తపల్లి రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) శ్రీ గోపాలకృష్ణను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కొత్తపల్లి రైల్వే స్టేషన్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్ సమీపం నుంచి రాణిపురం వరకు ఉన్న రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు.ఎదుర్కొంటున్నారని డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. రహదారిని వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి అనుకూలంగా చేయాలని కోరారు.అదేవిధంగా కొత్తపల్లి నుంచి కొక్కెరకుంటకు వెళ్లే మార్గంలోని రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకుతీవ్ర.అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. అక్కడ నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కొత్తపల్లి రైల్వే స్టేషన్ పేరును కొత్తపల్లి (హవేలీ)గా మార్చాలని, అలాగే కొత్తపల్లి స్టేషన్‌లో ప్రతి ప్యాసింజర్ రైలుకు హాల్ట్ కల్పించాలని కోరుతూ ప్రత్యేకంగా రిప్రజెంటేషన్ అందజేశారు.వినతిపై డీఆర్ఎం శ్రీ గోపాలకృష్ణ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులను వెంటనే పిలిపించి సమస్యలను పరిశీలించాలని.ఆదేశించినట్లు నాయకులు తెలిపారు .అనంతరం డీఆర్ఎం శ్రీ గోపాలకృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో 18వ వార్డు కార్పొరేటర్ వాసాల రమేష్, 17వ వార్డు కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ స్వర్గం వజ్ర నర్సయ్య, పొన్నం శ్రీనివాస్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

